**పత్రికాప్రకటన** **కాకినాడ, అక్టోబరు 26, 2019.**

**జిల్లాలో అందుబాటులో 27 ఇసుక రీచ్ లు.**

**ఇప్పటి వరకు లక్షా 13 వేల 415 మెట్రిక్ టన్నుల ఇసుక పంపిణీ**

-- జాయింట్ కలక్టర్ లక్ష్మీశ.

జిల్లాలో ప్రజలకు ఇసుక పంపిణీ కోసం 27 ఓపెన్ ఇసుక రీచ్ లను అందుబాటులో ఉంచడం జరిగిందని జిల్లా జాయింట్ కలక్టర్, ఎక్స్ అఫీషియో ఎగ్జిక్యుటివ్ డైరెక్టర్ , ఎపిఎండిసి జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 27 రీచ్ లకు అవసరమైన అనుమతులు పొంది ప్రజలకు ఇసుక పంపిణీ చేయడం కోసం ఎపిఎండిసికి అప్పగించడం జరిగిందన్నారు. ఈ రీచ్ లతో పాటు మరో నాలుగు డీసిల్టేషన్ పాయింట్ల ద్వారా 16 లక్షల 66 వేల 967 క్యూబిక్ మీటర్ల ఇసుక అందుబాటులోకి వస్తుందన్నారు. ఇటీవల వరదల మూలంగా బోట్ల ద్వారా పంపిణీ చేసే రీచ్ లు మాత్రమే అమలులో ఉన్నాయని, వరద నీరు తగ్గిన వెంటనే జిల్లాలో 15 ఓపెన్ రీచ్ లలో ర్యాంపులు ఏర్పాటు చేసి, ఇసుక పంపిణీని ఎపిఎండిసి చేపడుతుందన్నారు. వరదల సమయంలో ఇసుక పంపిణీకి ఆటంకం లేకుండా ఉండేందుకు 17 బోట్ రీచ్ లకు జిల్లా కలక్టర్ అనుమతించారన్నారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం కేతవానిలంక డీసిల్టేషన్, వెంకటనగరం డీసిల్టేషన్, రాజమహేంద్రవరం అర్బన్ మండలం బ్రిడ్జిలంక డీసిల్టేషన్ ( కోటిలింగాల రేవు),సీతానగరం మండలం కాతవరం డీసిల్టేషన్, వంగలపూడి కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లి, తాళ్ళరేవు మండలంలోని పిల్లంక, గోవలంక, పి.గన్నవరం మండలంలోని జొన్నలంక, మూజవరం, ఐ.పోలవరం మండలం పశువుల్లంక, రాజోలు మండలం సోంపల్లి, సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి, మల్కీపురం మండలం దిండి, మామిడికుదురు మండలం పెదపట్నం, పెదపట్నంలంక, పాసర్లపూడి 17 బోట్ రీచ్ లు అనుమతించడం జరిగిందన్నారు. జిల్లాలో గత సెప్టెంబర్ 4వ తేదీ నుండి ఇప్పటి వరకూ లక్షా, 20 వేల మెట్రిక్ టన్నులు ఇసుక పంపిణీ చేయాల్సి ఉండగా, లక్షా 13 వేల 415 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామన్నారు. అదే విధంగా ప్రైవేట్ పట్టాదారు భూముల నుండి ఇసుక తవ్వకాలకు సీతానగరం మండలం ములకల్లంక నుండి 30 దరఖాస్తులు రాగా లైన్ డిపార్ట్ మెంటులు గత మూడు రోజులుగా తనిఖీలు నిర్వహిస్తున్నాయని, ఈ తనిఖీ ఆధారంగా వచ్చిన నివేదికనుసరించి, ఈ పట్టా భూముల నుండి ఇసుక అందుబాటులోకి రానున్నదని జాయింట్ కలక్టరు లక్ష్మీశ తెలిపారు.

( సమాచార శాఖ చే జారీ )